

మెయిన్‌లో...

## ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా చర్యలు


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 31 మార్చి, 2024 | పేజీలు : 5


# వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న పట్టణవాసులు

**తాళం వేసిన ఇండ్లు, మహిళలే టార్గెట్**
**పట్టణంలో పనిచేయని సిసి కెమెరాలు**

**ప్రజాపక్షం/మోత్కూర్ :** మోత్కూరు మున్సిపాలిటీలో వరుస దొంగతనాలు చోటు చేసుకుంటున్నాయి. వరుస చోరీలు జరుగుతుండడంతో పట్టణ ప్రజలు పోలీసుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. పగలు, రాత్రి అని తేడా తెలియకుండా ఇంట్లో చొరబడి దొంగతనాలకు పాల్పడుతున్నారు. నగలు, డబ్బు దోచుకెళ్తున్నారు. తాళం వేసిన ఇండ్లు, నిద్రిస్తున్న మహిళలు టార్గెట్‌గా చేసుకొని దొంగతనాలకు జరుగుతున్నాయి. వరుస ఘటనలు జరుగుతున్న పోలీసుల నుండి ఎలాంటి స్పందన లేదంటూ పట్టణవాసులు, పోలీసుల తీరుపై విమర్శలు చేస్తున్నారు. మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం రాత్రి తెల్లవారుజామున ఇందిరానగర్ కాలనీలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. నిద్రిస్తున్న మహిళల నుంచి మూడు తులాల పుస్తెలతాడు దోచుకెళ్ళారు. బాధితురాలు గడ్డం యాదమ్మ తెలిపిన వివరాల మేరకు గురువారం రాత్రి రోజులాగే ఇంటి ఆవరణలో ఆరు బయట పడుకున్నారు. సుమారు 2 గంటల సమయంలో గుర్తుతెలియని దుండగులు మెడలో నుంచి మూడు తులాల బంగారు పుస్తెలతాడు కట్ చేసి దోచుకెళ్ళారు. బాధితురాలికి మెలకువ వచ్చి భర్తను లేపింది. భర్త లేచి చూసేసరికి ఆ దొంగ పారిపోవడం కనిపించాడు. భార్యను ఏమైందని అడుగగా నా మెడలో నుంచి బంగారు గొలుసు కత్తిరించుకొని వెళ్లారని తెలిపింది. భర్తతోపాటు చుట్టుపక్కల వాళ్ళు కూడా కాలనీలో వెతికి చూశారు. అయినా దొంగ కనిపించకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. మార్చి 8న మున్సిపాలిటీ పరిధిలోని అంగడి బజారులో మిట్ట మధ్యాహ్నం బట్టు లింగయ్య ఇంటికి తాళం వేసి ఉండడం చూసి, చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటనలో రూ.20వేల నగదు 120 తులాల వెండి దోచుకెళ్లారు. మార్చి 11న పోలిస్టేషన్ సమీపంలో పూలు అమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న మహిళ గంగరపు యాదమ్మ మెడలోంచి నాలుగు తులాల బంగారు గొలుసును దోచుకెళ్ళారు. ఇలా మార్చి నెలలో వరుసగా మూడు దొంగతనాలు జరిగాయి. గతంలో జరిగిన సంఘటనలో పోయిన వస్తువులు రికవరీ కాకపోగా కొత్త ఘటనలు తరచూ చోటుచేసుకుండడంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పోలీసుల తీరుపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రాత్రి, పగలు సమయాల్లో పహారా పెంచాలని, ఇలాంటి ఘటనలు పునావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

**నేరస్తులను గుర్తించడంలో సహకరించని సీసీ కెమెరాలు..**

వరుస చోరీలపై పలు పోలీసులు అప్రమత్తమయ్యారు. కానీ, దొంగలను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఏమాత్రం సహకరించడం లేదు. మోత్కూర్ మున్సిపాలిటీలో గతంలో నేరాల సంఖ్య తగ్గించేందుకు ప్రధాన కూడలితో పాటు గల్లీలలో కూడా 80 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కానీ వాటి నిర్వహణ లేకపోవడంతో నేరస్తుల కదలికలను గుర్తించడం లేదు. ఈ చోరీలకు పాల్పడేది పాత నేరస్తులా, లేక ఇక్కడి ప్రాంతాలకు చెందిన ముఠానా అనే అంశాలపై ఆరా తీస్తున్నారు. సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో అనుమానితులను గుర్తించడంలో పోలీసులకు సమస్యగా మారిందనే చేప వచ్చు.



ఎస్ ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్

మోత్కూర్ మున్సిపాలిటీలో మండలంలోని గ్రామాలలో దొంగతనాల పై అప్రమత్తంగా వుండడానికి అవగాహన కల్పిస్తున్నాం, పోలిసువారి సూచనలు తప్పనిసరిగా పాటించాలి. ప్రతి ఒక్కరూ తమ ఇంటి అవరనాలో సీసీ కెమెరాలు పెట్టించుకోవాలి. ప్రత్యేక మైన ముఠా దొంగతనాలకు పాల్పడుతున్నట్లు సమాచారం వుంది. జరిగిన ఘటనల పై ఉన్నత అధికారులతో ప్రత్యేక దృష్టి పెట్టారు.

## నల్లగొండ స్థానాన్ని కైవసం చేసుకుందాం

టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి,
తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్
చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి



మెయిన్‌లో...

## వేతనాలు ఇవ్వండి

సూపరింటెండెంట్‌కు
ఎఐటియుసి మెమోరండం




మెయిన్‌లో...

# నూతన విద్యా విధానం రద్దు చేయాలి

**ప్రజాపక్షం/ఆలేరు :** ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజు దేశవ్యాప్తంగా గత బిజెపి సర్కార్ నూతన జాతీయ విద్యా విధానం 2028 తీసుకొచ్చి దేశ విద్యార్థుల మేదస్సులు కార్పొరేట్లకు తాకట్టు పెట్టే ప్రయత్నం సరైనది కాదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. శనివారం ఆలేరు మండలంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మండల 35వ మహాసభలను ఆలేరు పట్టణంలోని విఆర్ కళాశాలలో నిర్వహించ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా సంస్థలలో మత విద్వేషాలు రెచ్చగొట్టడానికి తరగతి గది నుండి కలుషితం చేయడానికి విద్యా విధానం దోహపడుతుందన్నారు. పేద విద్యార్థులను దేశ అభివృద్ధిలో వారి మేధస్సును భాగస్వామ్యం చేయాల్సిన ప్రభుత్వాలే విద్యార్థుల ఐక్యతను దెబ్బతీసే విధంగా రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాసుల నరేష్, రాజేష్, విక్రమ్, కళ్యాణ్, భువన్, ప్రణయ్, ప్రదీప్, శ్రీరామ్, సాయి, అజయ్, చరణ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులను దోచుకుంటున్న మిల్లర్లు , ప్రైవేట్ వ్యాపారులు

**ప్రజాపక్షం/నడిగూడెం:** ధాన్యం కొనుగోళ్లలో మిలర్లు, ప్రైవేట్ వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా దోచుకుంటున్నారని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎక్కడా లేనివిధంగా నియోజకవర్గంలోని గ్రామాల్లోనే తరుగు పేరిట రైతులను దోచుకుంటున్న వ్యాపారుల పట్ల అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, గ్రామాల్లో ధాన్యం వ్యాపారులు బస్తాకు తరుగు పేరిట రెండున్నర కేజీలు తగ్గించి రైతుకు ధర చెల్లిస్తున్నారన్నారు. మిల్లర్లు బోరంలలో తెచ్చే ధాన్యానికి క్వింటాలకు రెండు కేజీలు తరుగు పేరిట తగ్గించి 90 కేజీలకు మాత్రమే పైకం చెల్లిస్తున్నారని తెలిపారు. రైతులు నానా ఆగచాట్లు పడి పండించిన పంటను కొనుగోలప్పుడు మిల్లర్లు, వ్యాపారులు మోసాలకు పాల్పడటం నేరమన్నారు. అధికారులు తక్షణమే స్పందించి మిల్లర్లు,వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# మృతదేహంతో మహిళ నిరసన



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** తనకు న్యాయం చేయాలని మృతదేహంతో ఇంటి ముందు నిరసన తెలిపిన సంఘటన శనివారం పట్టణంలో చోటు చేసుకుంది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పెన్‌పహాడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన మిర్యాలగూడ పట్టణం చందనకు మిర్యాలగూడ పట్టణం శాంతినగర్‌కు చెందిన ఆనందం వేణుతో 3 ఏండ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి 18 నెలల బాబు ఉన్నాడు. భర్త ఖమ్మంలోని కొత్తగూడెం రైల్వేస్టేషన్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. గత కొంతకాలంగా చందనను అదనపు కట్నం తీసుకురావాలని భర్త వేణుతోపాటు అత్త విజయలక్ష్మీ వేదింపులు చేయగా చందన తల్లిగారి ఇంటి వద్దనే ఉంటుంది. వరక్న్న వేదింపులపై సంవత్సరం క్రితం చందన కేసు పెట్టడంతో ఆ కేసును ఉపసంహరించుకోవాలని భర్త వేణుతోపాటు అత్త విజయలక్ష్మీ బెదిరించడంతో శుక్రవారం నాగులపాటి అన్నారం గ్రామంలో తమ ఇంటిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకోని చందన ఆత్మహత్య చేసుకుంది. చందన ఆత్మహత్యకు భర్త వేణు, అత్త విజయలక్ష్మీ కారణమని చందన కుటుంబసభ్యులు మృతదేహంతో ఇంటి ముందు నిరసన తెలిపారు. తమ కూతురు మృతికి కారణమైన భర్త అత్తలపై చట్టపరమైన చర్య తీసుకోని శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసులు జోక్యం చేసుకోని న్యాయం చేస్తామని హామి ఇవ్వడంతో నిరసన విరమించారు.

## ఓటర్‌లను చైతన్యం చేయాలి



మెయిన్‌లో...

## డిఆర్డిఏ ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమం



**ప్రజాపక్షం/యాదాద్రి కలెక్టరేట్:** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా స్వీప్ ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా యాదాద్రి కలెక్టరేటు కార్యాలయ ఆవరణలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఐకెపి సిబ్బంది, ఎపిఎం, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో కలిసి మానవ హారం కార్యక్రమం నిర్వహించారు. ఓటు హక్కు కలిగి వినియోగించుకొని ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.ఏ. కృష్ణన్, అడిషనల్ పిడి శ్రీనివాస్, డిపిఎం సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యగిరి లక్ష్మీనరసింహ్మాస్వామి దేవస్థానం హుండీ లెక్కింపు

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం వెంకటాపురంలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం సంబంధించిన హుండీ లెక్కింపు శనివారం నిర్వహించారు. 2 నెలల 21 రోజులకు గాను రూ.8,20,040 ఆదాయము వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎస్.మోహన్ బాబు తెలిపారు. లెక్కింపు ప్రక్రియ దేవాదాయ ధర్మదాయ శాఖ సహాయ కమీషనర్, నల్లగొండ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ నిఖిల్ పర్యవేక్షణలో జరిగిందని తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో దేవస్థానం అర్చకులు, సిబ్బంది, భక్తులు, కెనరా బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్స్ వీరేందర్ రెడ్డి, లాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నరసింహ పార్థివదేహానికి నివాళి

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం పులిగిల్ల గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు బొడ్డు నరసింహ అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి సిపిఎం పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి.జహంగీర్ పూలమాల వేసి నివాళులర్పించారు. వారితో పాటు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, మాటూరు బాలరాజు, పులిగిల్ల మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి, దొడ్డి బిక్షపతి, వేముల చంద్రయ్య, ఆనంద్ ముత్తయ్య, అమరేందర్, యేసయ్య మారబోయిన ముత్యాలు, వేముల నాగరాజు, జ్యోతిబాసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రన్ ఫర్ జీసెస్



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** గుడ్‌ఫ్రైడే,ఈస్టర్ పండుగలను పురస్కరించుకుని యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ నేరేడుచర్ల వారి ఆధ్వర్యంలో అన్ని సంఘాల పాస్టర్లు, నాయకుల ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని రన్ ఫర్ జీసెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ రన్ ఫర్ జీసెస్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి రక్షణ కోసం యేసుక్రీస్తు ఈ లోకంలో జన్మించారని అందరిని సమానంగా చూడాలని, ప్రేమ, కరుణ భావాలతో మెలగాలని, సేవతో ఉండాని చెప్పిన కరుణమయుడన్నారు.కార్యక్రమంలో జడ్‌పిటిసి రాపోలు నరసయ్య, బియస్పీ నియోజకవర్గ ఇంచార్జి రాపోలు నవీన్‌కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయనాయుడు, కర్రి సతీష్‌రెడ్డి, ఎండి. ఖలీమ్, పాస్టర్లు రాపోలు ఫిలిప్,పల్లె శ్యామ్, నతానియెల్ పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటువ్యాధి టీకాలు వేయించుకోవాలి

**ప్రజాపక్షం/అనంతగిరి :** ఈ నెల 15 నుండి ఏప్రిల్ 14 వరకు జిల్లాలోని ప్రతి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం జరుగుతున్నదని అందుకు ప్రతిరైతు స్వచ్ఛంధంగా వచ్చి తమతమ పశువులకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలు వేయించు కోవాల్సిన ఆవశ్యకత ఎదని జిల్లా పశువైద్య,పశుసంవర్ధక అధికారి డాక్టర్ కుమారస్వామి తెలిపారు.శనివారం మండలంలోని గోంద్రియాల గ్రామంలో పశువైద్యశాలను ఆకస్మీకంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి వరకు జిల్లాలో 50శాతం వరకు వ్యాక్సినేషన్ కార్యక్రమం పూరైందని, రాబోయే వారం రోజుల్లో వందశాతం పూర్తిచేసేలా జిల్లాలో ప్రతి పశువుకు వ్యాక్సినేషన్ వేసి గాలికుంటువ్యాధిని సమగ్రంగా నిర్మూలించే ప్రణాళికతో కృషి చేస్తున్నట్లు తెలిపారు.ప్రతిరోజుఎంపిక చేసిన గ్రామాలలో ఉదయం,సాయంత్రం వేళల్లో టీకాలు వేయాలని సూచించారు.టీకా వేసిన ప్రతి పశువు యొక్క వివరాలు పశుధాన్ మైబల్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. వ్యాక్సిన్ రవాణా, కోల్డ్‌చైన్ సరిగా ఉండేలా చూడాలని సిబ్బందికి ఆదేశాలిచ్చారు. జిల్లా అధికారి వెంట జూనియర్ పశువైద్యాధికారి ఖాన్, పంచాయతీ కార్యదర్శి వీరప్రభాకర్ పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీల్లో నగదు పట్టివేత

**ప్రజాపక్షం/నడిగూడెం:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న నగదును శనివారం పోలీసులు పట్టుకున్నారు. కృష్ణనగర్ కాలనీకి చెందిన శంకర్ అనే వ్యక్తి నడిగూడెం నుండి ద్విచక్ర వాహనంపై వస్తుండగా కృష్ణనగర్ లెఫ్ట్‌కెనాల్ వద్ద ఎస్ఐ అజయ్‌కుమార్ తనిఖీలు నిర్వహిస్తుండగా అతని వద్ద నుండి రూ.8.0వేలు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా నగదు తరలిస్తుండటంతో వాటిని సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.




# 'మాబడి జ్ఞాపకాల ఒడి' పుస్తకావిష్కరణ



**ప్రజాపక్షం/కోదాడరూరల్:** మండలంలోని కొమరబంద తేజ విద్యాలయంలోని 10వ తరగతి విద్యార్థులు చివరి పరీక్షలు రాసి వెళ్లిపోతున్న సందర్భంగా మాబడి జ్ఞాపకాలఒడి పుస్తకావిష్కణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డియస్పీ శ్రీధర్‌రెడ్డి, ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావులు మాబడి జ్ఞాపకాలఒడి పుస్తకాలను పాఠశాల ప్రిన్సిపల్ రమాదేవి, మార్గనిర్దేశకులు సోమిరెడ్డితో కలసి వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్డాలుతూ తేజ పాఠశాలలో చదవడం పిల్లల అదృష్టమన్నారు. విద్యార్థుల జ్ఞాపకాలు పదికాలాల పాటు నిలిచిపోయేలా ఈ పుస్తకాన్ని రూపొందించిన తేజ విద్యాలయ యజమాన్యానికి, పాఠశాల రీసెర్చ్ డెవలప్‌మెంట్ వింగ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.విద్యార్థుల జ్ఞాపకాలు అక్షర సత్యాలని, పుస్తకం వారి జీవితకాల బహుమతి అని ఆశీర్వచనాలందించారు.పాఠశాల ప్రిన్సిపల్ రమాదేవి, సోమిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి స్థాయికి ఎదగాలని, మానవతా విలువలు పెంచుకోవాలని తెలియజేశారు.

# మర్రిగూడ ఎంపిపిపై నెగ్గిన అవిశ్వాసం

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మర్రిగూడ ఎంపిపి మెండు మోహన్ రెడ్డి బిఆర్ఎ పై సొంత పార్టీ సభ్యులే పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. చండూరు ఇంచార్జ్ రెవిన్యూ డివిజినల్ అధికారి డి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో శనివారం మండల పరిషత్తు సమావేశ మందిరంలో అవిశ్వాస సమావేశము నిర్వహించారు. మండలంలో మొత్తము 11 మంది ఎంపిటిసిలు ఉండగా ముగ్గురు ఎంపిటిసిలు గైర్హాజరయ్యారు. అవిశ్వాసానికి ఏడుగురు సభ్యులే కావలసి ఉండగా 8 మంది సభ్యులు ఎంపిపి అవిశ్వాసానికి అనుకూలంగా చేతులెత్తారు . దీంతో ఎంపిపిపై పెట్టిన అవిశ్వాసము నెగ్గినట్లుగా ఆర్డీవో ప్రకటించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నాంపల్లి



సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. నూతన ఎంపిపిని త్వరలో ఎన్నుకునే అందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంపిడివో సిబ్బంది తెలిపారు

## ఉద్యోగ విరమణ పొందిన ఎస్ఐ దంపతులను సన్మానించిన జిల్లా ఎస్‌పి

**ప్రజాపక్షం/సూర్యాపేట :** ఉద్యోగ విరమణ చేసినటువంటి ఎస్ఐ జగన్‌మోహన్‌రెడ్డి దంపతులను వారి కుటుంబసభ్యుల సమక్షంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రాహుల్ హెగ్డే శనివారం శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఎస్ఐ, వారి కుటుంబసభ్యులకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియచేస్తూ పోలీస్ డిపార్టుమెంట్ నందు పోలీస్ కానిస్టేబుల్‌గా భర్తీ అయి 38 సంవత్సరాలు సేవలందించడం గొప్ప విషయమని, అభినందనీయమని వారి సేవలను కొనియాడారు. అనంతరం వారి కుటంబసభ్యులందరితో సుఖసంతోషాలతో గడపాలని, ప్రజాసేవలో పాల్గొనాలని కోరుకుంటున్నాము అని తెలిపారు. పోలీస్ ఉద్యోగం నిత్యం సవాళ్లతో కూడనది, ఎన్నో రోజులు కుటుంబాలకు దూరంగా ఉంటూ సేవలందించాల్సి వస్తుంది, అలాగే ఎంతో ఇమేజ్ ఉన్న ఉద్యోగమన్నారు. ఎస్ఐ మాట్లాడుతూ ఉన్నతాధికారుల సహకారంతో ప్రజలకు సేవలందించానని అందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు.

## తప్పిపోయి వచ్చిన మహిళను కుటుంబ సభ్యులకు అప్పగింత

**ప్రజాపక్షం/ మాడుగుల పల్లి:** మండలంలోని చెరువుపల్లి గ్రామ శివారులో గల వాగు దగ్గర ఒక అనుమానస్పద మహిళను గుర్తించిన చెరువుపల్లి గ్రామస్తులు వెంటనే మాడుగులపల్లి మండల పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో డ్యూటీలో ఉన్న ఏఎస్ఐ యాదగిరి కానిస్టేబుల్ సుదర్శన్ చెరువుపల్లి గ్రామానికి వెళ్లి ఆమెను స్టేషన్‌కు తీసుకువచ్చారు. వివరాలు తెలుసుకొని ఆ మహిళ నాగర్ కర్నూల్ జిల్లా చారకొండకు చెందిన మహిళగా గుర్తించి వాళ్ళ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి ఆమెను కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ విషయంలో కీలకపాత్ర పోషించిన ఎస్ఐ యాదగిరి కానిస్టేబుల్ సుదర్శన్ ఎస్సై శోభన్ బాబు అభినందించారు.




## వివాహ వేడుకలల్లో బీర్ల



**ప్రజాపక్షం/మోటకొండూర్:** మోటకొండూరు మండల కేంద్రానికి చెందిన వంగపల్లి నందిత వివాహ వేడుకలు మోటకొండూర్ ఫంక్షన్ హాలులో జరుగగా మరియు మాటూర్ గ్రామానికి చెందిన బైరపాక కార్తీక్ వివాహం వర్టూర్‌లోని వైఎం ఆర్ గార్డెన్‌లో జరుగగా వివాహ వేడుకలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, మోటకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డిలు నూతన వధువారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చూడాలి



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని జిల్లా ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎన్.శోభారాణి, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మి భాయి అధికారులకు సూచించారు. తుర్కపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం నీటి సమస్యలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాలలో ఉన్న నీటి సమస్యను తొలగించడం కొరకు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మిషన్ భగీరథ ఏఈ, పంచాయతీ కార్యదర్శులతో వేసవిలో నీటి ఎద్దడి రాకుండా తీసుకోవలసిన చర్యలపై పలుసూచనలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీవో వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇన్‌చార్జి ఎంపిపిగా ఉపేందర్

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల ప్రజాపరిషత్ ఇన్‌చార్జి అధ్యక్షులుగా సీపీఎం ఎంపీటీసీ నాగటి ఉపేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన ఇన్‌చార్జి ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించారు.



గతంలో ఎంపీపీగా ఉన్న కన్నెబోయిన జ్యోతిబలరాం అనివార్య కారణాల వల్ల రాజీనామా చేయడంతో ఎంపీపీ పదవికి ఖాళీ ఏర్పడింది. దీంతో జడ్పీ సీఈవో ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో భూక్యా యాకుబ్‌నాయక్ ఇన్‌చార్జి ఎంపీపీగా నియమిస్తూ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఎంపీపీ నాగటి ఉపేందర్ మాట్లాడుతూ అధికారుల, ప్రజా ప్రతినిధుల సహకారంతో మండల అభివృద్ధికి తోడ్పడుతానని ఆయన తెలిపారు.

# ఆమ్‌ఆద్మీ ఆధ్వర్యంలో ఢిల్లీలో ర్యాలీ

ప్రజాపక్షం/నందికొండ: ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అగ్రనేత అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్‌కు నిరసనగా మార్చి 31న దేశ రాజధానిలోని రాంలీలా మైదానంలో మహా ర్యాలీ నిర్వహించాలని ఆ పార్టీ, దాని మిత్రపక్షాలు నిర్ణయించుకున్నాయని ఆప్ నల్లగొండ జిల్లా కమిటీ నాయకులు పార్లమెంట్ ఇంఛార్జి డా. అన్సారీ అన్నారు. పార్టీ జాతీయ నాయకుల పిలుపుమేరకు నల్లగొండ జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ శనివారం ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టిందని, మార్చి 31న రామ్‌లీలా మైదానంలో జాతీయ స్థాయి ఇండియా కూటమి ముఖ్య నాయకులచే ఏర్పాటు చేసిన ఈ భారీ ర్యాలీలో పాల్గొని, ఆతరువాత పార్టీ చర్చల్లో పాల్గొనటం జరుగుతుందని ఆయన అన్నారు. ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో ఆప్ జిల్లా కమిటీ నాయకులు,జిల్లా అధ్యక్షులు ఎం.డీ కుతుబుద్దీన్ ,జిల్లా ఉపాధ్యక్షులు వెంకట సుబ్బయ్య, జిల్లా కార్యదర్శి యారా శ్రీను,సాగర్ ఇంఛార్జి మహేందర్ ప్రసాద్ యాదవ్,రాష్ట్ర రైతు నాయకులు పాల్గొన్నారు.

# రంజాన్ కిట్ల పంపిణీ



ప్రజాపక్షం / మిర్యాలగూడ: పట్టణానికి చెందిన వ్యాపారవేత్త చిన్ని శ్రీనివాస్ సహకారంతో రంజాన్ మాసం సందర్భంగా శనివారం పట్టణంలోని పలు ముస్లీం కుటుంబాలకు రంజాన్ కిట్లను సామాజిక వేత్త షేక్ హమీద్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ని శ్రీనివాస్ ప్రతి ఏడాది ముస్లీం మహిళలకు రంజాన్ కిట్లను అందచేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. పేద ముస్లీం కుటుంబాలను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు.

# ప్రగతి పురస్కారాలు అందుకున్న డ్రైవర్లు, కండక్టర్లు



ప్రజాపక్షం / మిర్యాలగూడ : ఆర్టీసీ సంస్థకు అధిక ఆదాయం, ఆయిల్ సేవ్ చేసిన కండక్టర్లు, డ్రైవర్లకు శనివారం డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్ ప్రగతి రథ చక్రాల పురస్కారాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రంగాల్లో విధుల పట్ల అంకితభావంతో పనిచేసిన డ్రైవర్లు, కండక్టర్లసుత ఆదర్శ ఉద్యోగులుగా గుర్తించి వారికి నగదు, ప్రశంసాపత్రాలు అందచేయడం జరుగుతుందన్నారు. ఆర్టీసీ అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐ భారతిభాయ్, ఎంఎఫ్ యాదగిరి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. జానకిరాములు, చంద్రకళ, లక్ష్మతి, పర్వీన్, జనార్ధన్, నారాయణలు పురస్కారాలు అందుకున్నారు.

# దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత : ఎంఎల్ఎ



ప్రజాపక్షం/చింతపల్లి : దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత కల్గుతుందని అందుకోసం ప్రతి ఒక్కరు దైవభక్తిని కల్గి ఉండాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. మండల పరిధిలోని మాల్ గొడకొండ్ల వెంకటేశ్వర నగర్‌లో శనివారం శ్రీ అలివేలుమంగ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ బ్రహ్మోత్సవాలలో ఎంఎల్ఎ బాలునాయక్ పాల్గొని అలివేలుమంగ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఎంఎల్ఎను ఘనంగా సన్మానించింది. తదనంతరం గుట్టపై జరిగిన రథోత్సవంలో ఎంఎల్ఎ పాల్గొని భక్తులను ఉత్సాహ పరిచారు. బాలునాయక్ మాట్లాడుతూ ఆలయాలభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వెంకటేశ్వర స్వామి ఆలయాభివృద్ధికి తన సహాయసహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండూరు భవానిపవన్‌కుమార్, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ్మా, నాయకులు దొంతం సంజీవ రెడ్డి, జాల నరసింహారెడ్డి, ఆ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, అంగిరేకుల గోవర్ధన్, ఆలయ కమిటీ చైర్మన్ పూరె లక్ష్మణ్, సిరాజ్‌ఖాన్, యాదిగౌడ్, వద్య దేవేందర్‌నాయక్, జానీయాదవ్, నర్సిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, హరికృష్ణ, హరినాయక్, శ్రీశైలం, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాల సమాజం పట్ల మాదిగ నాయకుల ధోరణి మారాలి



ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్: గత కొన్ని సంవత్సరాలుగా మాల కుల సమాజంపై మందకృష్ణ మాదిగ, కొంత మంది ఎంఆర్‌పిఎస్ నాయకుల మాల కుల సమాజం వ్యతిరేకంగా మాట్లాడటం మాల కులము మొత్తం రిజర్వేషన్స్ వారే అనుభవిస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర జనాభాలో 60లక్షల జనాభా ఉన్న మాల కులం వారిని కేవలం 18 లక్షల మంది జనాభా ఉన్నారని, మాదిగలు 80లక్షలు ఉన్నారని తప్పుడు ప్రచారం చేయడాన్ని మాల మహానాడు తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తళ్లమల్ల హస్సేన్ అన్నారు. శనివారం మాల మహానాడు సూర్యాపేట జిల్లా కమిటి అత్యవసర సమావేశంలో కుడకుడలో జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలలకు ఎంపి టికెట్ ఇవ్వరాదని, మేము కొరిన వారికి ఎంపి టికెట్ ఇవ్వాలని వత్తిడి చేస్తూ కాంగ్రెస్ పార్టీని బ్లాక్ మెయిల్ చేయడం మంచిది కాదన్నారు. మాల సమాజం పట్ల మాదిగ నాయకులు వ్యతిరేక ధోరణి మారాలని డిమాండ్ చేశారు. దళిత వ్యతిరేక పార్టీ ఐన బిజెపికి ఓటు వేయాలని మాదిగ కులస్తులను మందకృష్ణ కొరడం మంచిది కాదన్నారు. ఈ సమావేశంలో మాలమహానాడు జిల్లా గౌరవ అధ్యక్షులు బొల్లెద్దు గోపయ్య, న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షులు ఏడిండ్ల అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల నర్సయ్య, నాయకులు రాజారావు,, వెంకటనర్సయ్య, సైదులు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి ఎంపిగా గెలిపించండి



ప్రజాపక్షం/భువనగిరిరూరల్ : ప్రజాసేవ చేయడం కోసమే రాజకీయాల్లోకి వచ్చానని, తనకు తాతల సంపాదించిన ఆస్తి ఉందని, సంపాదించడానికి రాజకీయాల్లోకి రాలేదని భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ వెల్లడించారు. భువనగిరిలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుమ గొల సామాజిక వర్గానికి చెందిన తాను రాజకీయ జీవితం కాంగ్రెస్‌లో ప్రారంభం అయ్యిందన్నారు. తమది వ్యవసాయ కుటుంబమని, తనకు మస్తు ఆస్తులు ఉన్నాయన్నారు. తనను ఆశీర్వదించి భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. తమది భూస్వామల కుటుంబమని ఇబ్రహీంపట్నంలో తమ కుటుంబానికి మంచి పేరుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో కీలకంగా పని చేసి సామాన్య కార్యకర్త నుండి

ప్రారంభమై ఎమ్మెల్యే హోదాలో ఇబ్రహీంపట్నం ప్రజలకు సేవ చేశానన్నారు. 2013లో రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా పనిచేశానని తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి నయవంచకుడు, దుర్మార్గుడని ఆరోపించాడు. తెలంగాణ ఉద్యమంలో మరుకురా కీలకంగా పనిచేశానని తెలిపారు. పార్టీల్లోకి రావడం పోవడం జరుగుతూనే ఉంటాయని, కాని తన క్యారెక్టర్ అలాంటిది కాదని, పార్టీ ఏదైనా ప్రజాసేవ లక్ష్యం అన్నారు. కేసీఆర్ ఆశీర్వాదం మేరకు భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానన్నారు. గతంలో భువనగిరి ఎంపీగా పనిచేసిన బూర నర్సయ్య భువనగిరికి ఏమి చేయలేదని ఆరోపించారు. అదేవిధంగా కొత్త సీసాలో పాత సారా అన్న చందంగా చామల కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి కూడా పనితనం ఇలాగే ఉంటుందని విమర్శించారు. రాహుల్ గాంధీ సంతకం ఫోర్జరీ చేసిన విషయంలో చామల కిరణ్ కుమార్ రెడ్డిని సస్పెండ్ చేసిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఇలాంటి వారు భువనగిరి పార్లమెంటుకు అవసరమా అని విమర్శించారు. భువనగిరి పార్లమెంట్ ఓటర్లు ఆలోచించి తనను గెలిపించాలన్నారు. రాజకీయాల్లో తాను ఎవరికీ భయపడే ప్రసక్తి లేదని హెచ్చరించారు. అబద్దాలు, అహంకారపు మాటలతో గద్దెనెక్కిన రేవంత్ ప్రభుత్వానికి ఈ ఎలక్షన్లతో బుద్ధి చెప్పాలన్నారు. ఎకరాలు ఎండిపోతున్న రైతన్నలను పట్టించుకోవడం లేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. రైతులకు అండగా ఉండేందుకు బీఆర్ఎస్ పార్టీ అధినేత రైతులకు భరోసా కార్యక్రమాలు చేపట్టనున్నారు తెలిపారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు గొంగిడి సునీత, గాదరి కిషోర్ కుమార్, జడ్పిటిసి బీరు మల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, కంచి మల్లయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి భువనగిరి మండల అధ్యక్షుడు జనగాం పాండు, జిల్లా నాయకులు పుట్ట వీరేష్ యాదవ్, రేకల శ్రీనివాస్, పెంట నితీష్, నాకోటి నాగేష్, శ్రీనివాస్ , నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

ప్రజాపక్షం/బొమ్మలరామారం : అంబేద్కర్ ఆశయ సాధన కొరకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కే దయాకర్ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల లింగయ్య స్వామి అన్నారు. మండల కేంద్రంలో శనివారం దళిత హక్కుల మండల కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో దళితులపై అనేక దాడులు చేశారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితులందరికీ దళిత బంధు పథకం అమలు చేయాలని వారు కోరారు. దళితుల హక్కుల కొరకు దళిత హక్కుల పోరాట సమితి కృషి చేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేశం, మండల కన్వీనర్ జయమ్మ మధు రాజు నరసింహ భారతమ్మ మైసయ్య లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎస్‌సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నియామకం

ప్రజాపక్షం/మోటకొండూర్ : బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మోటకొండూరు మండలం మాటూరు గ్రామానికి చెందిన బైరపాక స్వామి నియమితులయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బుగ్గ దేవేందర్ చేతుల మీదుగా శనివారం నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు తండ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14న భీమ్ యాత్రను విజయవంతం చేద్దాం



ప్రజాపక్షం/భువనగిరిరూరల్ : మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా ఏప్రిల్ 14న జరిగే భీమ్ యాత్రను విజయవంతం చేయాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. శనివారం భువనగిరిలోని యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవనంలో ఏర్పాటుచేసిన యువజన సంఘాలు, విద్యార్థి సంఘాలతో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ మాసంలో జరిగే మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ఏప్రిల్ 5న భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతులను పురస్కరించుకొని అంబేద్కర్ జయంతి రోజున భువనగిరి పట్టణంలో నిర్వహించే భీమ్ యాత్ర సందర్భంగా విద్యార్థులతో కవాతు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వనం రాజు, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పస్తవుల అభిలాష్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొల్లూరి హరీష్ మాదిగ, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పడిగెల ప్రదీప్, బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు కనుకుంట్ల రమేష్, ఇటుకల దేవేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నియామకం

ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్: భారతీయ జనతాపార్టీ మహిళ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా పెన్‌పహడ్ మండలానికి చెందిన కేసరి శోభారెడ్డిని నియమించినట్లు మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శిల్పారెడ్డి శనివారం నియామక పత్రంను బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శోభారెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన సంకినేని వెంకటేశ్వర్‌రావుకు, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వరస్వామి అనుగ్రహం పొందాలి : మాజీ ఎంఎల్ఎ

ప్రజాపక్షం/చింతపల్లి : కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి అనుగ్రహం పొందాలని బిఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ శాసనసభ్యుల రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని మాల్ గొడకొండ్ల గ్రామంలో శనివారం శ్రీ అలివేలుమంగ పద్మావతి వేకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో రవీంద్రకుమార్ పాల్గొని స్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ రవీంద్రకుమార్‌ను ఘనంగా సన్మానించింది. రవీంద్రకుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో కెసిఆర్ పాలనలోనే ఆలయాలకు మహర్దశ వచ్చిందన్నారు. యాదాద్రి పుణ్యక్షేత్రాల పునర్నిర్మాణం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, ఆలయ కమిటీచైర్మన్ పూరె లక్ష్మణ్, నాయకులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, కొండూరి శ్రీనివాస్, అండెకార్ అశోక్, వింజమూరి రవి, దందేటికర్ విజయ్‌ప్రసాద్, శ్రీశైలంగౌడ్, విజయ్, వెంకటయ్య, యాదయ్య, పులిరాజు, నిరంజన్, ఆరెకంటి రాధాకృష్ణ, నర్సింహ్మ, గోపి, బిచ్యానాయక్, చందర్‌నాయక్, పరమేష్, జంగయ్య, శ్రీనయాదవ్, లక్ష్మణ్, జగదీశ్, శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యాలయ కార్యదర్శి నియామకం

ప్రజాపక్షం/భువనగిరిరూరల్: భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయ కార్యదర్శిగా ఉడుత భాస్కర్ నియమితులయ్యారు. శనివారం భువనగిరిలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఉడుత భాస్కర్ నియమిస్తూ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ నియామక పత్రం అందజేశారు. ఉడుత భాస్కర్ మాట్లాడుతూ నాకు అప్పగించిన ఈ భాధ్యతను శక్తి వంచన లేకుండా నిర్వహిస్తామని తెలిపారు.

## మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి




ప్రజాపక్షం/మోత్కూర్: గ్రామాల్లో మంచినీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మోత్కూరులో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఎండలు తీవ్రం అవుతున్నందున గ్రామాలలో త్రాగు నీటి సమస్య నెలకొందని, బావుల్లో, బోర్లలో భూగర్భ జలాలు, అడుగంటి, నీటి ఎద్దడి ఏర్పడిందని అన్నారు. వేసవి తీవ్ర రూపం దాల్చకముందే, నివారణ చర్యల్లో భాగంగా అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కోరారు. నీటి సమస్య ఎదుర్కొంటున్న గ్రామాలను గుర్తించి, అవకాశం ఉన్న ప్రాంతాలలో నూతన బోర్లు వేయడం, ప్రైవేటు వ్యక్తుల బోర్ల నుండి, బావుల నుండి, నీటిని కొనుగోలు చేయడంతో పాటు, మిషన్ భగీరథ పైపు లైన్లు, ఎప్పుడి కప్పుడు మరమత్తులు చేసి, ఓవర్ హెడ్ ట్యాంక్ లకు నీరు సరఫరా చేసేలా చూడాలని అన్నారు. సమస్య తీవ్రంగా ఉన్న చోట ట్యాంకర్ల ద్వారా త్రాగు నీరు సరఫరా చేసేవిధంగా గ్రామాలలోని ప్రత్యేక అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం



ప్రజాపక్షం/గరిడేపల్లి: ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని మాజీ జడ్పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై మండలంలోని తాళ్లమల్కాపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు రాతికింది అంజయ్య,వార్డు మెంబర్లతో పాటు 50 కుటుంబాలు శనివారం మాజీ జడ్పిటిసి శ్రీనివాస్‌గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి వారు పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియోజకవర్గాన్ని ఉన్నత స్థానంలో నిలబెట్టేందుకు తీవ్ర స్థాయిలో కృషి చేస్తున్నారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దేశంలో పెద్ద పార్టీగా అవతరించి రాహుల్‌గాంధీ ప్రధాని అవుతారని,మోడీ ఆరాచాక పాలనకు దేశప్రజలు చరమగీతం పాడాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో అనంతరాములు,పెండెం శ్రీను,అనంతు శేఖర్,యరగాని వెంకటేశ్వర్లు,వట్టికూటి వెంకటేశ్వర్లు,చెరుకు అంజయ్య, వట్టికూటి వెంకటేశ్వర్లు,దాసరి నాగరాజు, శివకృష్ణ ఉన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



ప్రజాపక్షం / మిర్యాలగూడ: మాపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, వారి నుంచి ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని బాధితులు చల్లా శ్రీనివాస్, కొండా సైదులు కోరారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని గూడూరు శివారులో 29/6/1/1లో వంశపారంపర్యంగా చల్లా శ్రీనివాస్ బంధువులకు చెందిన 7 ఎకరాలు వ్యవసాయ భూమి ఉందని అట్టి భూమిని 2017లో విక్రయించామని తెలిపారు. అందులో చల్లా శ్రీనివాస్‌కు సంబంధించిన సుమారు పది గుంటల భూమి ఉందని అట్టి భూమి మాదే అంటూ పట్టణానికి చెందిన రియల్టర్ పెద్ది శ్రీనివాస్, కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్, రామకృష్ణులు దౌర్జన్యానికి దిగుతున్నారని ఆరోపించారు. ఆ భూమిపై వారికి హక్కు లేదని, న్యాయపరంగా ఉంటే కోర్టులో చూసుకోవాలని సూచించామని తెలిపారు. అయినప్పటికీ ముగ్గురితోపాటు మరికొంతమంది దౌర్జన్యంగా భూమిపై వేసిన కడియలు, కంచెలు తొలగించారని చెప్పారు. పైగా శుక్రవారం రాత్రి హౌసింగ్‌బోర్డులో తమ కార్యాలయంపై వారితోపాటు మరికొంతమంది దౌర్జన్యానికి దిగి దాడి చేసి గాయపరిచి దుర్భాషలాడారని అన్నారు. జరిగిన దాడిపై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. దాడికి పాల్పడిన ముగ్గురితోపాటు మరికొంతమందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వారి నుంచి ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలన్నారు.

## రైతులకు అవగాహన సదస్సు

ప్రజాపక్షం/మోటకొండూర్ : ఏరువాక కేంద్రం మరియు వ్యవసాయ శాఖ అధికారుల సంయక్త సహకారంతో శనివారం మోటకొండూర్ మండలంలో రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారిణి కె.అనురాధ మాట్లాడుతూ నేల పరిరక్షణ, వరి యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. ఏరువాక కేంద్రం జిల్లా శాస్త్రవేత్త డా॥ బి.అనిల్ కుమార్, కె.మమతలు మాట్లాడుతూ ప్రతీ పంటలో యాజమాన్య పద్ధతులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్, సూరజ్, ఏడిఏ పద్మావతి, మండల వ్యవసాయ అధికారిణి ఎస్.సుజాత, ఎంఆర్ఓ శాంతిలాల్, ఎంపిడిఓ ఇందిర, ఏఈఓలు సంధ్య, శివాణి, రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.




# చైన్ స్నాచర్ అరెస్టు.. 4 తులాల పుస్తెల తాడు స్వాధీనం

ప్రజాపక్షం/యాదాద్రి భువనగిరి ప్రతినిధి: జల్సాలకు అలవాటు పడి చైన్ స్నాచింగ్ కు పాల్పడిన ఒక వ్యక్తిని అరెస్టు చేసి 2 లక్షల రూపాయల విలువైన 4 తులాల బంగారు పుస్తెల తాడును స్వాధీనం చేసుకున్నామని భువనగిరి జోన్ డిసిపి రాజేష్ చంద్ర తెలిపారు.దొంగతనానికి సంబంధించిన వివరాలను ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేసారు.ఇంటర్మీడియట్ వరకు చదువు మానివేసి ట్రాక్టర్ డైవర్ గా పని చేస్తున్న యువకుడు తాగుడు వ్యసనానికి బానిసైనాడని తాగడానికి డబ్బులు లేకపోవడం తో హన్మాపూర్ గ్రామంలో మునలావిడ మెడలో ఉన్న4 తులాల బంగారు పుస్తెల తాడును లాక్కొని పారిపోయాడని చెప్పారు.దొంగిలించిన బంగారం ఆభరణాన్ని అమ్మడానికి వెళ్తుండగా భువనగిరి మండలం అనంతారం ఎక్స్ రోడ్ దగ్గర వెహికల్ చెకింగ్ లో పట్టుబడ్డాడని వివరించారు.. బాధితురాలు రంగ నీలమ్మ భువనగిరి రూరల్ పోలీసు స్టేషనులో ఫిర్యాదు ఇచ్చారని శనివారం పట్టుకుని కేసు నమోదు చేసామని చెప్పారు.12 గంటల లోపల ఈకేసును ప్రత్యేక పరిశోధన చేసి నేరస్థుడిని పట్టుకున్న ఏసిపి ఇ.రవికిరణ్ రెడ్డి,భువనగిరి రూరల్ సిఐ ఎం.ప్రభాకర్ రెడ్డి ని అభినందించారు. ఎస్ఐలు సంతోష్ కుమార్, శివ నాగప్రసాద్, పిసిలు తదితరులు ఉన్నారు.

## ప్రజలతో ఉన్న వ్యక్తి కృష్ణ

ప్రజాపక్షం/ఆలేరు : 37 సంవత్సరాల ఉద్యోగరీత్య నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించే వ్యక్తి సీనియర్ సహాయకులు కేతావత్ కృష్ణ అని ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమని డివిజన్ ఆర్డీవో అమరేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆలేరు మండలంలోని ఏఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఏర్పాటు చేసిన ఉద్యోగ పదవి విరమణ మహోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఉద్యోగం చేస్తూ కానీ కృష్ణ ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలు తీర్చేవాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీజీవో స్టేట్ ప్రెసిడెంట్ ఉపేందర్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో జగన్ రెడ్డి, ఆర్ఐ సత్యనారాయణ రెడ్డి, నరేంద్ర చారి, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సన్నాహక సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; సూర్యాపేట జిల్లా మఠంపల్లిలో శనివారం జరిగిన కాంగ్రెస్ నల్గొండ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి దేవరకొండ ఎంఎల్ఏ బాలునాయక్ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ తరలివెళ్ళారు. ఈ సందర్భంగా ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణాలో అత్యధిక సీట్లు గెలవడంతో పాటు కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు.

## ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. నాలుగు పరీక్షా కేంద్రాలలో చివరి రోజు సోషల్ స్టడీస్ పేపర్ పరీక్షకు 790 మంది విద్యార్థులకు గాను 786 మంది విద్యార్థులు హాజరైనట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చీఫ్ సూపరిండెంట్ చెరుపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఒకేషనల్ కోర్స్ వారికి ఏప్రిల్ 02న పరీక్షలు ముగుస్తాయని అన్నారు. పరీక్షలు ప్రశాంతంగా జరపడంలో సహాయ సహకారాలు అందించిన విద్యా శాఖ అధికారులకు, పోలీస్ శాఖకు, వైద్య ఆరోగ్య శాఖకు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా వారికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంపిడిఒపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/గుండాల; విధుల పట్ల అలసత్వం వహిస్తూ సమయ పాలన పాటించకుండా విధులకు గైర్హాజరు అవుతున్న గుండాల ఎంపిడిఓ దేవికపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఎంపిడిఓ కార్యాలయం ముందు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ స్థానిక ఎంపిడిఓ విధుల్లో చేరిన నాటి నుండి సకాలంలో విధులకు రాకపోవడం వల్ల కింది స్థాయి అధికారులు సైతం సమయ పాలన పాటించడం లేదని అన్నారు. గ్రామ సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిన తర్వాత ఇంచార్జీ అధికారుల పాలనలో పర్యవేక్షణ లోపం వలన గ్రామాల్లో ఉపాధి హామీ పనులు నత్తనడకన సాగుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు, త్రాగు నీరు, పారిశుధ్య పనుల పర్యవేక్షణ సమీక్షలు చేయాల్సిన బాధ్యత గల ఎంపిడిఓ విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం పట్ల జిల్లా ఉన్నతాధికారులు స్పందించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## బిజెపి జిల్లా అధికార ప్రతినిధిగా శ్రీనివాస్



ప్రజాపక్షం/తుర్కపల్లి : యాదాద్రి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా తుర్కపల్లి మండలం మల్కాపురం గ్రామానికి చెందిన మేకల శ్రీనివాస్ యాదవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ శ్రీనివాస్‌కు నియామక పత్రాన్ని అందచేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఎన్నికకు సహకరించిన డాక్టర్ కాసం వెంకటేష్, రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు భానోత్ శత్రు నాయక్, జిల్లా నాయకులకు మండల నాయకులకు బూత్ అధ్యక్షులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపి, అందరికీ అందుబాటులో ఉంటూ పార్టీ ఎదుగుదలకు నా వంతు కృషి చేస్తానని తెలిపాడు. ఈ కార్యక్రమంలో జక్కుల వెంకటేష్ యాదవ్, శెలమయ్య, పాల నరేష్ గౌడ్, భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చండూరు ఆర్డీవో ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మర్రిగూడ మండల కేంద్రం లోని తహశీల్దార్ కార్యాలయాన్ని చండూరు ఆర్డీవో సుబ్రహ్మణ్యం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ధరణి ప్రత్యేక కార్యక్రమం వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులను తనిఖీ చేసి పనిని వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మునయ్య , తహశీల్దార్ బక్క శ్రీనివాసులు, డిటి తారకరామన్, ఆర్ఐ పాండురంగా రెడ్డి, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల దాడిలో పట్టుబడిన మద్యం

**ప్రజాపక్షం/ శాలిగౌరారం:** పార్లమెంటు ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో శాలిగౌరారం ఎస్ఐ వాస ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి శుక్రవారం రాత్రి మండల పరిధిలోని గురజాల గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న దుకాణాలపై దాడులు నిర్వహించారు. కిరాణా షాపులో మద్యం అమ్ముతున్న షేక్ పాషా ఇంట్లో సోదాలు చేయగా 20 బీర్లు లభ్యమయ్యాయి. పట్టుబడిన మద్యం విలువ 3250 రూపాయలు ఉంటుందని ఎస్ఐ తెలిపారు. అనంతరం పట్టుబడిన మద్యం సీసాలను పోలీస్ స్టేషన్ కు తరలించి సీజ్ చేశారు.అక్రమంగా బెల్ట్ షాపు నడుపుతున్న షేక్ పాషాపై ఎక్సైజ్ ఆక్ట్ 34(ఏ) సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాలలో ఎవరైనా బెల్ట్ షాపుల ద్వారా కిరాణా షాపులలో మద్యాన్ని విక్రయిస్తారో వారి పైన చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పదవ తరగతి విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** మండుతున్న ఎండలలో పరీక్షలు రాస్తున్న పదవ తరగతి విద్యార్థులకు ఉపశమనంగా ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్యర్యంలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. నార్కట్ పల్లి మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షా కేంద్రాల లోని విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లను ఆ సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ కోసం ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. మండలం లోని పలు గ్రామాల నుండి విద్యార్థులు పరీక్షలు రాయడానికి వస్తుండటంతో,ఎండ వేడికి అధికంగా ఉంటుండడం వలన విద్యార్థులకు మజ్జిక ప్యాకెట్లు పంపిణీ చేశానన్నారు. మా సంస్థ ఆధ్యర్యంలో రానున్న రోజుల్లో ఇంకా ఏన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్ శ్రీనివాస్ చారి,యువజన నాయకుడు దైద నాగరాజు, ఎల్లాచారి, లింగస్వామి,ముఖేష్,తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ అధ్యక్ష పదవికి కళ్యాణీ రాజీనామా

**ప్రజాపక్షం/చండూరు:** చండూరు ఎంపిపి పదవికి పల్లె కళ్యాణీ శనివారం రాజీనామ చేశారు. తన రాజీనామ పత్రాన్ని శనివారం జిల్లా పరిషత్ కార్యనిర్వాహణ అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డికి అందజేసి తన రాజీనామను ఆమోదించాల్సిందిగా కోరారు. నాలుగు సంవత్సరాల 9నెలలు గా మండల అబివృద్ధికి సహకరించిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు,రాజకీయ పార్టీల నాయకులకు, మండల ప్రజలకు కళ్యాణీ కృతజ్ఞతలు తెలిపారు.



# రఘువీర్‌రెడ్డి విజయం ఖాయం : ఎంఎల్ఏ

**ప్రజాపక్షం/దేవరకొండ;** రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి విజయం ఖాయం అని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహా స్వామి పుణ్యక్షేత్ర ప్రాంగణం నందు నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహాక సమావేశానికి నియోజకవర్గం నుండి పార్టీ శ్రేణులతోకలిసి తరలివెళ్ళారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీల పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళాలని కార్యకర్తలకు సూచించారు. అనంతరం మైనార్టీ



వెల్ఫేర్ ఆర్గనైజేషన్ చలివేంద్రంను ఎంఎల్ఏ బాలునాయక్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి, నల్గొండ టీపిసిసి కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, శ్రీధర్‌రెడ్డి, హరికృష్ణ, శుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/మోతె:** మండలంలోని రాఘవాపురం క్రాస్‌రోడ్డు సమీపంలో పిఏసిఎస్ సిరికొండ సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్ధార్, ఏవో సంఘమిత్ర, అరుణలు శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని ఎండబెట్టుకుని కేంద్రానికి తీసుక రావాలన్నారు. ఎండలు తీవ్రంగా ఉండటం వలన కొనుగోలు కేంద్రంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మంచి నీరు వంటి సౌకర్వాలు ఏర్పాటు చేయాలన్నారు.ధాన్యం 17శాతం తేమ ఉండాలన్నారు. ఏ గ్రేడ్ ధాన్యం ధర 2203 బి గ్రేడ్ ధర 2183 రైతులకు చెల్లించాలన్నారు.కార్యక్రమంలో సీఈవోలు బాణాల అనంతరెడ్డి,దోసపాటి ఉపేందర్,ఆర్ఐ అజయ్‌కుమార్, ఏఈవో ఉయ్యాల కార్తీక్, సొసైటీ సిబ్బంది గూని శ్రీనివాస్, మధు,సతీష్ పాల్గొన్నారు.



## ఘనంగా రన్ ఫర్ జీసెస్




**ప్రజాపక్షం/సూర్యాపేట/నల్లగొండ:** గుడ్‌ఫ్రైడే రోజును యేసుక్రీస్తు పరలోక ప్రాప్తిచెంది ఆ మరుసటి రోజు ప్రభువు పునురుస్ధానం చెందారని సెంటీనరీ బాప్టిస్టు చర్చి సంఘకాపరి రెవరెండ్ డాక్టర్ ఎం.ప్రభుదాస్ తెలిపారు.సూర్యాపేట సెంటనరీ బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో శనివారం రన్‌ఫర్ జీసెస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.చర్చి కాంపౌండ్ వద్ద ప్రారంభమై కొత్త బస్టాండ్ వద్ద ర్యాలీ ముగిసింది. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో పాస్టర్లు మాట్లాడుతూ మానవాళి పాప విమోచనానికి యేసుక్రీస్తు తన ప్రాణాలను శిలువలో అర్పించిన రోజున గుడ్‌ఫ్రైడేగా, తిరిగి మూడవ రోజు ఆదివారం సమాధిలో నుండి లేచిన రోజున ఈస్టర్‌గా జరుపుకుంటామని తెలిపారు.కార్యక్రమంలో సూర్యాపేట పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా చైర్మన్ మామిడి శ్యామ్సన్, జిల్లా ఎలక్షన్ చైర్మన్ జాకబ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాబురావు, పట్టణ సలహాదారు జోహార్‌పాల్, పట్టణ అధ్యక్షుడు జలగడం డేవిడ్ రాజ్, మత్తయి, సెంటీనరి బాప్టిస్ట్ సంఘ పెద్దలు, కార్యవర్గసభ్యులు, విశ్వాసులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం:** క్రీస్తు సిలువపై మరణించి తిరిగి మూడో రోజున తిరిగి జన్మించడం గొప్ప విశేషమని రెవ రెండ్ ఫాదర్ డా మోజస్ అన్నారు. ఏసుక్రీస్తు తమ రక్తం శిలువపై చిందించి మానవాళికి పాప విమోచన కలిగించాడని చెప్పారు. నల్లగొండ యునైటెడ్ పాస్టర్స్ ఫలోషిప్ అండ్ చర్చెస్ , వైఎంసిఏ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవరకొండ రోడ్ లోని మరియమాత చర్చి నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ డిఈఓ కార్యాలయం మీదుగా ప్రకాశం బజార్ గుండా క్లాక్ టవర్ వరకు కొనసాగింది . ఈ రన్ ఫర్ జీసస్ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రేఖల భద్రాద్రి, ఫాదర్ జోసఫ్ రెడ్డి, టి ఎస్ క్రిస్టఫర్ ముఖ్య అతిథిలుగా పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మోజస్ మాట్లాడుతూ క్రీస్తు సిలువపై మరణించి తిరిగి మూడో రోజున తిరిగి జన్మించడం గొప్ప విశేషమని అన్నారు. ఏసుక్రీస్తు తమ రక్తం శిలువపై చిందించి మానవాళికి పాప విమోచన కలిగించాడని చెప్పారు. అందుకోసం నిర్వహిస్తున్న రన్ ఫర్ జీసస్ కు ఎంతో ప్రాముఖ్యత ఉందని చెప్పారు. ఏసుక్రీస్తు పేదలను, దిక్కులేని వారిని అభాగ్యులను ఆదరించి ఆర్థికంగా లేని వారికి సహాయం చేయాలని చెప్పారని,ఆయన బాటలో పయనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్ పిజె జేమ్స్ , వైఎంసిఏ జిల్లా అధ్యక్షుడు టిఎస్ విలియమ్స్ ,ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ పొలిటికల్ సెక్రెటరీ పసల శౌరయ్య , డా ,, పుల్లారావు , డా ,, అనితా రాణి, నల్గొండ యునైటెడ్ పాస్టర్స్ ఫలోషిప్ అండ్ చర్చెస్ సభ్యులు లక్ష్మయ్య , సంజీవ , జయ ప్రకాష్ , కృపానందం , కొంక సాంసన్ , ఎలీషా , దుబ్బ అశోక్ సుందర్ , ప్రేమ్ , ప్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి అబివృద్ధి కోసం కృషి చేయాలి

**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మండల పరిధిలోని బంగారిగడ్డ బిజెపి బూత్ కమిటీలను శుక్రవారం పార్టీ మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు సమక్షంలో ఎన్నుకున్నారు. గ్రామంలోని 198వ బూత్ అధ్యక్షుడుగా ఎన్నికైన నిమ్మల బిక్షం ,200వ బూత్ అధ్యక్షుడుగా ఎన్నికైన నల్పరాజు సతయ్యకు నియామక పత్రంను అందజేశారు. కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు , నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు కోమటి వీరేశం, మాజీ బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యుడు పాల్వాయి సత్యనారాయణరెడ్డి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మాదగోని నాగార్జున, నల్పరాజు యాదగిరి, బోయపల్లి లక్ష్మయ్య, పల్లె వెంకటేశం, నిమ్మల వెంకన్న, మోహన్, సందీప్, అనంత మహేందర్,మలయ్య, భూతరాజు శ్రీశైలం, రాంబాబు, అరవింద్,రవి,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపి, వైస్ ఎంపిపి రాజీనామా



**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా ఉమ్మడి చందంపేట మండలం నేరేడుగొమ్ము ఎంపిపి మరియు వైస్ ఎంపిపి తమ రాజీనామా లేఖలను శనివారం జిల్లా పరిషత్ కార్యాలయం అధికారికి అందజేయడం జరిగింది. ఎంపిపి బాణావత్ పద్మ, వైస్ ఎంపిపి అరెకంటి ముత్యాలమ్మ 2019లో ఎంపిటిసిలుగా గెలిచి మండలం ఎస్టి రిజర్వేషన్ కావడంతో మెజార్టీ ఎంపిటిసిలు ఎంపిపిగా బాణావత్ పద్మను, వైస్ ఎంపిపిగా ముత్యాలమ్మను ఎన్నుకున్నారు. ఇప్పటివరకు 4 సంవత్సరాల 9 నెలల పదవి కాలం అయిన తరుణంలో మారిన రాజకీయ సమీకరణల నేపథ్యంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలుగా మరియు ఉపాధ్యక్షురాలుగా పదవులకు స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నామని ఇందులో ఎటువంటి రాజకీయ దురుద్దేశం, రాజకీయ ఒత్తిళ్ళు లేవని కేవలం ఆరోగ్య కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు రాజీనామ లేఖలో పేర్కొనట్లు తెలిపారు.

## పార్లమెంట్ సన్నాహక సదస్సుకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు




**ప్రజాపక్షం/డిండి;** డిండి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శనివారం హుజూర్‌నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామంలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహాక సదస్సుకు డిండి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బస్సుల్లో తరలివెళ్ళారు. వారిలో డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, మండల అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, మండల నాయకులు భాస్కర్‌రెడ్డి, దామోదర్‌రావు, చంద్రారెడ్డి, శేఖర్‌రెడ్డి, రేఖ్యానాయక్, నాగేశ్వర్‌రావు, లక్ష్మి , లకృతి, లక్ష్మణ్, దామోదర్ రెడ్డి, శేఖర్, ఆంజనేయులు, సాయికుమార్, మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పోయిన సెల్ ఫోను అందజేత

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండలానికి చెందిన కొర్ర వినోద్, కె.లచ్చులు నెల క్రితం సెల్ ఫోన్లు పోయినవి అని స్థానిక పోలీస్ స్టేషన్‌లో యస్ఐ జె.జగన్‌కు ఫిర్యాదు చేయగా(సిఈఐఆర్)ద్వారా ట్రెస్ చేసి అట్టి సెల్ ఫోన్‌లను వారికి అందజేశారు. ఫోన్ పోగొట్టుకున్న బాధితులు ఎస్సై జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా తన సెల్ ఫోన్లను పోగొట్టుకున్న వారు నారాయణపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే ట్రేస్ చేసి వారికి అందజేస్తామని అన్నారు.

## మండల ఎంపివోగా దుర్గాప్రసాద్

**ప్రజాపక్షం/నడిగూడెం:** మండల పంచాయతీ అధికారిగా వై.దుర్గాప్రసాద్‌ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపిడివో ఇమామ్ తెలిపారు. దుర్గా ప్రసాద్ ప్రస్తుతం నడిగూడెం గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. గతంలో పంచాయతీ అధికారిగా పనిచేసిన లింగారెడ్డి సస్పెన్సన్ కావడంతో దుర్గాప్రసాద్‌ను మండల పంచాయతీ కార్యదర్శిగా అదనపు బాధ్యతలను అప్పగించారు.

## బిజెపి అధికార ప్రతినిధిగా దశరథ

**ప్రజాపక్షం/ఆలేరు :** యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా ఆలేరు పట్టణానికి చెందిన తునికి దశరథ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ నియమక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, రాష్ట్ర ఓబిసి కార్యదర్శి కమిటీ హరికృష్ణ, పట్టణ అధ్యక్షులు గంగేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, జిల్లా కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి సుభాష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.